ప్రజాశక్తి

బుధవారం 20 సెప్టెంబర్ 2023 5 కర్నూలు

సమావేశంలో మాట్లాడుతున్న కె. ప్రభాకర్ రెడ్డి

మార్పును గమనించండి...

- ముఖ్యమంత్రి వైఎస్.జగన్ - 77 చెరువులకు నీటి విడుదల ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/కర్నూలు కలెక్టరేట్

ప్రతి గ్రామంలోనూ పాలన మారిందని, మార్పును గమనించాలని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించారు. తొలుత ఓర్వకల్లు విమానాశ్రయం నుంచి కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఆలంకొండ హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 77 చెరువులకు నీటిని మంగళవారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా విడుదల చేశారు. క్రిష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద రూ.253.72 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ముందుగా పంపుహౌస్ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన కర్నూలు – నంద్యాల జిల్లాల పశ్చిమ ప్రాంత 77 చెరువులకు హంద్రీ నీవా సుజల స్రవంతి కాలువ నుంచి సాగు, తాగునీరు అందించే పథకానికి సంబంధించిన పైలాన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అక్కడే ప్రాజెక్ట్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్, మ్యాప్‌ను పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏయే మండలాలకు నీరు ఎలా సరఫరా అవుతుందనే విషయాలను, పంపింగ్ కెపాసిటీతో పాటు ఇతర వివరాలను ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నీటిని విడుదలకు సంబంధించిన ప్యానెల్ బోర్డును స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా నీటి వివరాలను జలవనరుల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ రెడ్డి శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం హెలిక్యాప్టర్ ద్వారా నంద్యాల జిల్లా డోన్ చేరుకుని అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రతిపక్షాలు చెప్పే అబద్ధాలు నమ్మవద్దని, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మార్పును ప్రజలు గమనించాలని కోరారు. 77 చెరువులకు 90 రోజుల్లో 1.42 టిఎంసిల నీటిని నింపే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. పక్కనే శ్రీశైలం ఉన్నా మెట్ట ప్రాంతాలకు నీరందని పరిస్థితి అని, అంతటి దారుణ స్థితి ఉన్నా గతంలో ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఎన్నికల ముందు మోసం చేసేందుకు జిఒ ఇచ్చారని, తాము నాలుగేళ్లలో చెరువులకు నీళ్లు నింపే ప్రాజెక్టును జాతికి అంకితం చేశామని చెప్పారు. అనేక రకాలుగా ఉపయోగపడుతున్న గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యం పెంచామన్నారు. అదనంగా నీళ్లు కేటాయించామని తెలిపారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకులు రూ.300 కోట్ల కుంభకోణం చేస్తే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షం చేసిన తప్పులు రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తామని అన్నారు. జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి అంజాద్ బాషా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీలు పోచా బ్రహ్మానందరెడ్డి, సంజీవ్ కుమార్, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్లు జి.సృజన, మనజీర్ జిలానీ సామూన్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీలు ఇస్సాక్, రామ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

స్విచ్చాన్ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం నిరసన

డోన్ నియోజకవర్గంలో పలు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం నాయకులు ముఖ్యమంత్రి సభలో నిరసన తెలిపారు. ఒక్క సారిగా ఎర్రజెండాలు పైకి లేపి నిరసన తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సిపిఎం నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా స్వాగతం...వీడ్కోలు

తిరుపతి రేణిగుంట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో మంగళవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు ఉదయం 10.10 గంటలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యమంత్రికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్, కలెక్టర్ డాక్టర్ జి.సృజన, డిఐజి సెంథిల్ కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హాఫీజ్ ఖాన్, శిల్పా చక్రపాణి రెడ్డి, తోగురు ఆర్థర్, డాక్టర్ సుధాకర్, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం 2.23 గంటలకు చేరుకున్నారు. అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుంచి గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణమయ్యారు.

జగన్‌కు స్వాగతం పలుకుతున్న హాఫీజ్‌ఖాన్

జగన్‌కు చిత్రపటం అందజేస్తున్న కలెక్టర్, జెసి

ధరల పెంపునకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సన్నద్ధం

-22న రాష్ట్ర బస్సు జాతాను జయప్రదం చేయండి
-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, ధరలు, విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సన్నద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆదోనిలోని మెట్రో ఫంక్షన్ హాలులో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచారని విమర్శించారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాట ఇచ్చి ఉన్న ఉద్యోగాలను తొలగించే పనుల్లో మోడీ నిమగ్నమయ్యారని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఏ దేశంలో పెరగనంతగా భారతదేశంలో పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నప్పటికీ, అదే స్థాయిలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాల్సింది ఉందని, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకే విధంగా పెరుగుతున్నాయని విమర్శించారు. విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు అమ్మేందుకు మోడీ సిద్ధమయ్యారని తెలిపారు. ఉక్కు పరిశ్రమను నిలబెట్టుకోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్క మాటైనా మాట్లాడలేని విమర్శించారు. మోడీని వ్యతిరేకిస్తే అప్పులకు అనుమతి ఇవ్వడేమోననే భయం, పాత కేసులు తిరగదోడి జైలుకు పంపుతారని భయంతో కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేస్తున్నారని తెలిపారు. మోడీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగ సంస్థలను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. నరేంద్ర మోడీకి ఈ దేశాన్ని పరిపాలించే అర్హత లేదని, 2024 ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఇంటికి సాగనంపుతారని హెచ్చరించారు. ఈనెల 22న ఆదోనిలో ప్రారంభం కానున్న రాష్ట్ర బస్సు జాతాను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, బి.రామాంజినేయులు, జిల్లా నాయకులు ఎమ్‌డి.అంజిబాబు, సి.గురు శేఖర్, సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, సీనియర్ నాయకులు ఈరన్న, మహానంది రెడ్డి, కౌతాళం, ఎమ్మిగనూరు, దేవనకొండ, ఆస్పరి, ఆలూరు, కోసిగి, మంత్రాలయం, తుగ్గలి మండల కార్యదర్శులు ఈరన్న, వీరశేఖర్, హనుమంతు, షాకీర్, రాముడు, జయరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-పత్తికొండ

రైతుల పండించిన టమాటాకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు టమాట మార్కెట్ సందర్శించి రైతులతో మాట్లాడారు. సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ పత్తికొండ మార్కెట్ లోని టమాటా ధరలు పూర్తిగా పతనం కావడంతోరైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టమాటాకు గిట్టుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ఏజెంట్ కమీషన్ నూటికి రూ.పది తీసుకోవడం అన్యాయమన్నారు. మార్కెట్ సెక్రెటరీ కార్నలిస్‌కు రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. రైతులకు మార్కెట్లోని మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేని పక్షంలో రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేయబడతామని హెచ్చరించారు.

వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

క్లాప్ డ్రైవర్ల సమస్యను పరిష్కరించండి : సిఐటియు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఆరవరోజు డిప్యూటి లేబర్ కమిషన్ కార్యాలం ఎదుట ధర్నా సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని, అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, వీక్లీఆఫ్ లు, గుర్తింపు కార్డులు, పని భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారెళ్ల రామాంజనేయులు (విజయ్), న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు,సాయిబాబా, బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కన్వీనర్ సుధాకరప్ప, సిఐటియు నగర ఉపాధ్యక్షులు రామకృష్ణ, మహమ్మద్ రఫీలు ధర్నానుద్దేశించి మాట్లాడుతూ కర్నూలు నగరాన్నిచెత్త లేని నగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో స్వచ్ఛాంధ్రప్రదేశ్ క్లాప్ ఆటోలను నడిపే డ్రైవరన్నలు పనిచేస్తున్నారన్నారు. 4నెలల నుండి 9 నెలల జీతాలు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచడం వలన కార్మికుల కుటుంబాలు పస్తులున్న పనిచేస్తున్నారని తెలిపారు. అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వకుండా, తక్కువ జీతాలు ఇస్తూ వారి జీతంలో నుండి ఇఎస్ఐ, పిఎఫ్ కటింగ్ చేస్తున్నా ఇఎస్ఐ కార్డు గాని, పిఎఫ్ అకౌంట్లు ఇవ్వకుండా కార్మికులను మోసం చేస్తున్నారని తెలిపారు. కార్మికుల కడుపు కాలి కుటుంబాలను పోషించు లేక అనేక ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి బతకవలసి వస్తుందన్నారు. అగ్రిమెంట్ ప్రకారం వారాంతపు సెలవులు అమలు చేయాలని ఉన్న అమలు చేయకుండా సెలవు అడిగిన వారిని డబ్బులు ఇచ్చి బదులు డ్రైవర్‌ను ఏర్పాటుచేస్తేనే సెలవు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. చైతన్యంతో జీతాలు వారి హక్కులు అడగిన కార్మికులను ఏజెన్సీ వారు, మున్సిపల్ అధికారులు వేధిస్తూ పని నుండి అక్రమంగా తొలగిస్తున్నారని అన్నారు. వేధింపుల కారణంగానే ఇద్దరు కార్మికులు చనిపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. వారిని మున్సిపల్ అధికారులు, ఏజెన్సీ ఆదుకోలేదని బాధ వ్యక్తం చేశారు. అక్రమంగా అకారణంగా తొలగించిన రఘును, సాయిచరణ్‌లకు డ్యూటీ ఇవ్వకుండా వేధిస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలు త్వరగా పరిష్కారం కాకపోతే క్లాప్ ఆటోలు బంద్ చేసి సమ్మె చేయాల్సి వస్తుందని వారు గుర్తు చేశారు. ధర్నా కార్యక్రమం దగ్గరకు వచ్చి అర్జీ తీసుకోని క్లాప్ డ్రైవర్ల సమస్యలపై జాయింట్ మీటింగ్ వేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు నాయకులు, క్లాప్ డ్రైవర్లందరూ ఆటోలు నిలిపి పాల్గొన్నారు.

ధర్నా అనంతరం డిసిఎల్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

అప్పీలు చేసుకున్న అభ్యర్థులు 21న రావాలి

ఎస్ఐ అభ్యర్థులకు డిఐజి సూచన

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పోలీసు నియామక ప్రక్రియలో భాగంగా రాయలసీమ జోన్‌కు సంబంధించి ఎస్ఐ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు కర్నూలు ఎపిఎస్‌పి 2వ బెటాలియన్‌లో ఆగష్టు 25 నుంచి దేహదారుఢ్య పరీక్షలు జరుగుతున్నాయి. ఎవరైనా సమస్యల పై అప్పీల్ చేసుకుని, రిక్విజేసేన్ లెటర్ రాసి ఇచ్చిన పురుష, మహిళా అభ్యర్థులు కూడా ఈనెల 21న (గురువారం) అప్పీలుకు హాజరు కావాలని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరు కాని ఎస్ఐ అభ్యర్థులు సెప్టెంబర్ 20న హాజరు కావచ్చన్నారు. ఈనెల 4న వర్షం కారణంగా రాని పురుష అభ్యర్థులు అప్పీలు చేసుకున్న పురుషులు, మహిళ అభ్యర్థులు కూడా ఈనెల 21 హాజరు కావాలన్నారు. సెప్టెంబర్ 5న వర్షం కారణంగా రాని ఎస్ అభ్యర్థులు ఈనెల 22న హాజరు కావాలని డిఐజి తెలిపారు.

కాల్వబుగ్గ నిరసనలో పాల్గొన్న టిడిపి నేతలు

రాష్ట్రంలో మా విజయాన్ని ఆపలేరు : టిడిపి

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని, నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా కేసుల నుంచి బయటకు వస్తారని టిడిపి కర్నూలు , నంద్యాల జిల్లాల అధ్యక్షులు బిటి నాయుడు, మల్లేల రాజశేఖర్ అన్నారు. వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా పెట్టిన అక్రమ కేసు నుంచి బయటపడుతారన్నారు. మంగళవారం టిడిపి రాష్ట్ర పార్టీ కమిటీ ఆదేశాల మేరకు కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు, బిటి నాయుడు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ఉమ్మడి కర్నూలు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కాల్వబుగ్గ రామేశ్వరం ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలన పూర్తిగా అప్రజాస్వామికంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలలో విశ్వాసం కోల్పోయిందన్నారు. యువగళం పేరుతోలోకేష్, చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రజలమధ్య తిరుగుతుంటే బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఓర్వలేక చట్టాన్ని తన గుప్పిట్లోకి తీసుకొని చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారన్నారు. టిడిపి నాయకులు ఎన్ఎండి.ఫరూక్, ఏరాసు ప్రతాప్రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బి సి జనార్ధన్ రెడ్డి, గౌరు వెంకటరెడ్డి, తిక్కారెడ్డి, మాండ్ర శివానందరెడ్డి, గౌరు చరిత, కోట్ల సుజాతమ్మ, కె.మీనాక్షి నాయుడు, పి.తిక్కారెడ్డి, కెయి ప్రభాకర్, ధర్మవరం సుబ్బారెడ్డి వై.నాగేశ్వరరావుయాదవ్, నాగేంద్ర, కె పార్వతమ్మ, ఎస్.ముంతాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ పూర్తి చేస్తాం

అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ గురించి అన్ని రాజకీయ పార్టీల అధికారిక ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కొన్ని పోలింగ్ స్టేషన్లు పనిచేయని స్థితిలో ఉన్నాయని వాటిని వెరిఫై చేసి తిరిగి పునరుద్ధరించాలని లేదా స్థాన మార్పిడి చేయాలని కోరారు. కొందరు ప్రతినిధులు తమ తమ పోలింగ్ స్టేషన్లలో ప్రజల సౌకర్యార్థం పరస్పరం మార్పించాలని అభ్యర్థించారు. పోలింగ్ స్టేషన్‌లను కొత్త స్థానాలకు తరలించడంపై ఓటర్లకు విస్తృత ప్రచారం కల్పించాలని రాజకీయ ప్రతినిధులు అభ్యర్థించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీల అభ్యర్థనలన్నింటిని సముచితంగా గుర్తించామని, నిశితంగా పరిశీలిస్తామని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సకాలంలో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ జరుగుతుందని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ మోహన్ , టౌన్ ప్లానింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కమిషనర్

నంది పద్య నాటక పోటీలకు శ్రీకృష్ణ కమలపాలిక ఎంపిక

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్

అక్టోబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం నంది నాటక పోటీలను నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 10 నాటకాలను సాంఘిక నాటకం విభాగంలో నందిఅవార్డు కమిటీ ప్రాథమిక పరిశీలన పూర్తి చేసింది. సోమవారం ప్రాథమిక పరిశీలన పూర్తికాగా మంగళవారం ఫలితాలను చైర్మన్ పోసాని మురళీకృష్ణ ప్రకటించారు. ప్రకటించిన ఫలితాల్లో పద్య నాటక విభాగంలో కర్నూలు టిజివి కళాక్షేత్రం కళాకారులు నటించి రూపొందించిన శ్రీకృష్ణకమలపాలిక పద్యనాటకం ఎంపికైనట్లు దర్శకులు, నందిఅవార్డుగ్రహీత పత్తి ఓబులయ్య తెలిపారు. ఇప్పటికే ఈ నాటకం తెనాలి పోటీల్లో ద్వితీయ బహుమతిని, మిర్యాలగూడ తెలంగాణ సాంస్కృతిక కేంద్రం నిర్వహించిన పోటీల్లో ప్రథమ బహుమతిని అందుకున్న విషయం విధితమే. కళాకారులను దర్శకులు పత్తి ఓబులయ్య అభినందించారు.

'శ్రీకృష్ణ కమలపాలిక' ఓ సన్నివేశం

'తానా' నారీ సాహిత్యభేరికి బల్లూరి ఉమాదేవి

ప్రజాశక్తి - కర్నూలు కల్చరల్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా ప్రపంచ సాహిత్య వేదిక ఈనెల 24న ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నారీ సాహిత్య భేరీ అంతర్జాతీయ శతాధిక కవయిత్రుల సమ్మేళనానికి ఎపి నుంచి కర్నూలు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ బల్లూరి ఉమాదేవిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. తానా వారు నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో కవిత్వం వినిపించటానికి తనకు విశిష్టమైన స్థానాన్ని కల్పించినందుకు తానా అధ్యక్షులు నిరంజన్ శృంగ వరపుకు , తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూర, సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ లకు ఆమె ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

కొలువుదీరిన గణనాథులు

వన్‌టౌన్ ఏర్పాటు చేసిన 56 అడుగుల విగ్రహాన్ని సందర్శించి కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో గణనాథుల విగ్రహాలను భారీ ఎత్తున్న ప్రతిష్ఠించారు. వీధివీధినా వినాయక విగ్రహాలను పెట్టి పూజలు చేస్తున్నారు. నగరమంతా వినాయక చవితి సందడి కనిపించింది. కర్నూలు ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్, నగర మేయర్ బివై 46వ వార్డ్‌లోని పలు గణేష్ విగ్రహలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వాసు, తెలుగు అనిల్, వైసిపి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు వారు వన్ టౌన్ పరిధిలో ఏర్పాటుచేసిన 56 అడుగుల వినాయక విగ్రహాన్ని పరిశీలించారు.

కర్నూలు కార్పొరేషన్: కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మట్టితో చేసిన వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పర్యావరణ అనుకూల విగ్రహాలను ప్రోత్సహించడం , ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలలోని రసాయనాల వల్ల కలిగే కాలుష్యం పెరగడం గురించి పౌరులలో అవగాహన పెంచడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు. కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించే సంప్రదాయం 3 దశాబ్దాల తర్వాత మళ్లీ తిరిగి ప్రారంభించారు. మేయర్ బివై. రామయ్య, మున్సిపల్ కమీషనర్ ఎ.భార్గవ్ తేజ , అదనపు కమిషనర్ పివి. రామలింగేశ్వర్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి,కార్పొరేషన్ మేనేజర్ ఎన్ .చిన్న రాముడు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సి బెళగల్ : మండలంలో 20 గ్రామాలలో 90 చోట్ల గణపయ్యలు కొలువుదిరాయి. నేడు నిమజ్జనం కాగా వేడుకలను ప్రశాంతంగా జరపుకోవాలని ఎస్ఐ పీరయ్య నిర్వహకులకు, ప్రజలకు సూచించారు.

పోలకల్ ఆర్‌బికె, సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలం పోలకల్ లో ఆర్‌బికె, సచివాలయం నూతన భవనాలను కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు సేవలు సౌలభ్యం కోసం ప్రభుత్వం అన్నీ విధాలుగా దృష్టి సారించిందన్నారు.

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్

బ్యాంకు సేవలను విస్తరించాలి

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

కెడిసిసి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రైతులతో పాటు ఇతరులకు కూడా రుణాలు అందిస్తూ బ్యాంకు సేవలను విస్తరించాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎస్‌కెడి కాలనీ ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాలు వద్దన కెడిసిసి బ్యాంకు నూతన భవనాన్ని ప్రారంభించారు. రూ.85 లక్షలతో నిర్మించిన బ్యాంకు భవనాన్ని కెడిసిసి బ్యాంకు జిల్లా అధ్యక్షులు ఎస్.విజయ మనోహరి, ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆదోనిలో జిల్లా సహకార బ్యాంకు రావడం, నూతన భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం తరపున రైతు భరోసా, పంట నష్ట పరిహారం, రైతులకు సున్నా వడ్డీ, రైతులకు వైఎస్ఆర్ యంత్ర సేవల సంబంధించి సబ్సిడీ రుణాలు, రైతు కిసాన్ మరెన్నో పథకాల ద్వారా ఈ బ్యాంకుల్లో లబ్ధి పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు. 2024లో కచ్చితంగా జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం రాష్ట్ర ప్రజల తథ్యమన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, సిఇఒ రామాంజనేయులు, వార్డు కౌన్సిలర్ రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వైసిపి పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, ప్రతాపరెడ్డి, బ్యాంకు మేనేజర్ నాగరాజు, ఇక్బాల్, ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల అన్ను భాయ్ పాల్గొన్నారు.

రైతులకు బాసటగా జగన్

- మార్కెట్ యార్డు ఛైర్మన్ నారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

పూజలు నిర్వహిస్తున్న గుమ్మనూరు నారాయణ

వర్షాల్లేక కరువులో అల్లాడుతున్న రైతులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ తెలిపారు. 77 చెరువులకు నీరందించే బృహత్తర కార్యక్రమం చేపట్టారని చెప్పారు. మంగళవారం బెల్డోన గ్రామంలో సర్పంచి కరివేముల సావిత్రి, గోవిందు ఆహ్వానం మేరకు వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అన్నదాన నిమిత్తం వినాయకుని కమిటీ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాల్లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. జగన్ చొరవతో ఆలూరు, పత్తికొండ, డోన్ నియోజకవర్గాల్లోని చెరువులకు నీరు నింపి సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తున్నారని తెలిపారు. వైసిపి నాయకులు గోవర్ధన్ యాదవ్, శ్రీధర్, తిరుమలేష్, చిన్న పెద్దయ్య, సతీష్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. సోమవారం పట్టణంలో రెండు నూతన ఆస్పత్రులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజారోగ్యం, పేదల జీవితాల్లో వెలుగులు నింపేదుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో మాత, శిశుఆస్పత్రి, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి 200 పడకల ఆస్పత్రిగా నూతన భవనం ఏర్పాటు చేశామన్నారు. రూ.475 కోట్లతో మెడికల్ కళాశాలను ఆదోనికి రావడం సంతోషకరమని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో పేదలు వైద్యానికి దూరమై మృతి చెందేవారని తెలిపారు. ప్రభుత్వాస్పత్రిలో అన్నీ సక్రమంగా ఉన్నాయని, సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వైఎస్ఆర్ డాక్టర్స్ అసోసియేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి, ఆస్పత్రి సూపరింటెండెంట్ మాధవి లత, రవికుమార్, వైసిపి పట్టణ గౌరవాధ్యక్షులు చంద్రకాంతరెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఇస్మాయిల్, దస్తగిరి నాయుడు, నారాయణ, కల్పవల్లి, కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, సురేష్ చిన్న, చలపతి, ఆర్‌టిసి రెహమాన్ పాల్గొన్నారు.

బాబుకు మద్దతుగా 'మేము సైతం'

ప్రజాశక్తి - నందవరం

పోస్టు పంపుతున్న గురురాజ్ దేశాయి

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతుగా 'మేము సైతం' టిడిపి నాయకులు అండగా నిలుస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌కు 116 ఉత్తరాలు పంపించారు. ముందుగా టిడిపి మండల యువ నాయకులు గురురాజ దేశాయి ఆధ్వర్యంలో నందవరంలో వెలసిన వినాయక విగ్రహాలను సందర్శించారు. రాష్ట్రానికి జగన్ అనే విఘ్నం నుంచి విముక్తి ప్రసాదించాలని కోరుకుంటూ, చంద్రబాబుకు మద్దతుగా 'మేము సైతం – బాబు కోసం' అని నినదించారు. మాజీ సర్పంచి రామన్న గౌడ్, దేశాయి యూత్ అధ్యక్షులు సాధిక్, కె.శివ, డానియేల్, జయన్న, నాగేంద్రప్ప, నర్సప్ప, దేశాయి యూత్ సందీప్, కాసీం పాల్గొన్నారు.

అడిగేవారు.. ఆపేవారు లేక..

- కర్ణాటకకు జోరుగా రేషన్ బియ్యం రీసైక్లింగ్
- పేదల బియ్యంతో రూ.కోట్లకు పడగ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పేదలకు అందాల్సిన బియ్యం పెద్దల పాలవుతోంది..పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని అక్రమార్కులు ఎలుకల్లా బొక్కేస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం పెద్ద ఎత్తున రైస్ మిల్లులకు తరలి, తిరిగి ఎఫ్‌సిఐకి వెళ్తుంది. ఈ బ్లాక్ మార్కెట్ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆదోనిలో యథేచ్ఛగా సాగుతోంది. గతంలో లబ్ధిదారులకు చేరిన రేషన్ బియ్యం గ్రామాల్లో ఉన్న పలు రకాల దుకాణదారులు మిల్లర్లకు అమ్మేవారు.నేడు నేరుగా రేషన్ దుకాణం నుండి మిల్లర్లకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి...

వాస్తవానికి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) కోసం రైస్ మిల్లులకు తరలిస్తుంది. అనంతరం రైస్ మిల్లర్లు వడ్లను వర్కింగ్ చేసిన బియ్యాన్ని తట్టు(గన్ని) బస్తాలలో నింపి ప్రతి బస్తాకు వారి రైస్ మిల్ ట్యాగ్(చిరునామా కాగితం)తో అటాచ్ చేసి సీఎంఆర్‌కు తరలిస్తారు. అనంతరం ప్రభుత్వం మిల్లర్ల ద్వార తీసుకున్న బియ్యాన్ని తిరిగి రేషన్ దుకాణాలకు పంపిణీ చేస్తారు. పంపిణీ అయిన బియ్యం గ్రామాల్లో లబ్దిదారులకు అందజేస్తారు. ఆదోని మండల పరిధిలోని అన్ని గ్రామంలో రేషన్ బియ్యం మాఫియా 'గప్ చుప్' గా సాగుతోంది. ఈ బియ్యాన్ని గ్రామాల్లో, పట్టణాల్లో సేకరించి గుట్టు చప్పుడు కాకుండా చెక్‌పోస్టులు దాటుకొని కర్ణాటకలోని శిరుగుప్ప రైస్ మిల్లులకు చేరిపోతున్నాయి. కూతవేట దూరంలో పోలీస్ స్టేషన్లో ఉన్న పట్టించుకునే నాథుడు లేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు సరైన సమయంలో స్పందించకుంటే అక్రమార్కులకు పాలు పోసి సహకరించినట్లవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లోని బస్తీల నుంచి సేకరించే బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటించాలన్నా, రైస్ మిల్లులకు చేరవేయాలన్నా మండల స్థాయిలో కొందరు వ్యక్తులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలుస్తోంది. పట్టణ స్థాయిలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, కమీషన్ మీద అమ్ముకునే చిరుదందా సాగించిన ఓ వ్యక్తి ఇప్పుడు ఆదోని పట్టణాన్ని శాసించే బియ్యం లీడర్‌గా మారితే, రైస్ మిల్లులో పార్టనర్‌గా చేరి, ఆ రైస్ మిల్లుతో పాటు పలు ఇతర మిల్లులకు రేషన్ బియ్యం రీసైక్లింగ్ కోసం తరలించే లీడర్‌గా మరో వ్యక్తి మారి దందా సాగిస్తున్నారు.

రూ.లక్షల్లో మామూళ్లు..

రేషన్ బియ్యం పక్కదారి పట్టడంలో అన్ని ప్రధాన ప్రభుత్వ శాఖల అధికారుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన పౌరసరఫరాల శాఖలోని జిల్లా స్థాయి అధికారుల నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలోని వివిధ హోదాల్లో ఉన్న వారి వరకు బియ్యం దందా సాగించే వారికి సహకారం అందిస్తున్నట్లు భావిస్తున్నారు. మామూళ్లు ఇవ్వలేని గ్రామ, మండల స్థాయిలోని ఆటో ట్రాలీలను అప్పుడప్పుడు సీజ్ చేసి అధికారులు కంటితుడుపు చర్యలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులతోపాటు బియ్యం వాహనాలు రాష్ట్ర సరిహద్దులు దాటే మార్గంలో ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్లను ఈ వ్యాపారులు మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. బియ్యం రవాణా చేసే ఓ 'వీరుడు'మామూళ్ల కిందనే నెలకు రూ.10 లక్షలకు పైగా ముట్ట చెపుతాడంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. ఇతనిపై 12 కేసుల వరకు ఉన్నాయి.

విషాదంలో.. విషాదం...

- రెండు ఎద్దులు, 45 మేకలు మృతి

ప్రజాశక్తి - కౌతాళం

మృతి చెందిన ఎద్దులు, మేకలు

మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో ఓ రైతు కుటుంబంలో విషాదంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. మంగళవారం రెండు ఎద్దులు, 45 మేకలు అగ్ని ప్రమాదంలో మృతి చెందాయి. గ్రామస్తుల వివరాల మేరకు... గ్రామానికి చెందిన రైతు వెంకటేష్‌కు ఇద్దరు కుమారులు మల్లయ్య, శివలింగ ఉన్నారు. వ్యవసాయ కుటుంబం కావడంతో ఎద్దులతోపాటు మేకలు పెంచుకున్నారు. వీటి కోసం గ్రామ సమీపంలోని తమ పొలంలో షెడ్డును నిర్మించి ఎద్దులు, మేకలను ఉంచారు. రైతు వెంకటేష్ ఎద్దులకు, మేకలకు కాపలాగా షెడ్డులోనే రాత్రిపూట నిద్రపోయేవారు. నెల రోజుల క్రితం నిద్రిస్తున్న సమయంలో వెంకటేష్ పాము కాటుకు గురై మృతి చెందారు. ఈ విషాదం నుంచి కోలుకోక ముందే మరో సంఘటన చోటు చేసుకోవడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగింది. పశువుల పాక షెడ్‌లో వెలుతురు కోసం దీపం పెట్టగా ఆ దీపమే అగ్ని ప్రమాదానికి కారణమై రెండు ఎద్దులు, 45 మేకలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ సంఘటనతో పశు సంపదతో పాటు వ్యవసాయ పనిముట్లు కాలిపోయి బూడిదయ్యాయి. సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.

కోటకొండ వరకు సాగునీరివ్వాలి

హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేసి

- మంత్రి జయరామ్‌కు రైతుసంఘం, వ్యకాస వినతి

ప్రజాశక్తి- దేవనకొండ

హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు సాగునీరు ఇవ్వాలని రైతుసంఘం, వ్యకాస నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని చెరువులన్నింటినీ హంద్రీనీవా నీటితో నింపాలని, పంట కాలువ నిర్మాణం చేపట్టాలని కోరారు. మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సూరి, సీనియర్ నాయకులు నారాయణస్వామిలు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. హంద్రీనీవా ప్రధాన కాలువకు గుండ్లకొండ వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి గుండ్లకొండ నుంచి కోటకొండ వరకు గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బంటుపల్లి, చెల్లెలి చెలిమిల, బేతపల్లి, బండపల్లి, వెంకటాపురం, పల్లెదొడ్డి, మాచాపురం వంటి 12 గ్రామాల్లో 20 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మండలంలో హంద్రీనీవా నుంచి 42 వేల ఎకరాలకు సాగు స్థిరీకరణ ఉందని, పంట కాలువ లేకపోవడంతో రైతులు హంద్రీనీవా నీటిని వినియోగించుకో లేకపోతున్నారని తెలిపారు. వెంటనే పంట కాలువలను నిర్మించాలని కోరారు. మండలంలోని హంద్రీనీవా కాలువ పనులు పాలకుర్తి నుంచి తెర్నేకల్ వరకు, కప్పట్రాళ్ల దగ్గర పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం నాయకులు షాకీర్, అశోక్, రైతులు జయచంద్ర, తిప్పన్న, మాదాల మార్కండేయులు, కౌలుట్ల స్వామి, భాస్కర్ పాల్గొన్నారు.

మంత్రి గుమ్మనూరుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎస్సీ వర్గీకరణ ద్వారానే రిజర్వేషన్ ఫలాలు

- పదో రోజూ ఎంఆర్‌పిఎస్ దీక్షలు
- సంఘీభావం తెలిపిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎస్సీ వర్గీకరణ ద్వారానే దళితుల్లోని ప్రతి కులానికీ రిజర్వేషన్ల ఫలాలు అందుతాయని, రిజర్వేషన్లు పొందే దగ్గర దళితుల మధ్య అసమానతలు ఉన్నాయనేది దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన కమిషన్లు తేల్చి చెప్పాయని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని చేపట్టిన మాదిగల నిరసన దీక్షలు మంగళవారం 10వ రోజుకు చేరుకున్నాయి. టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉపర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, ఆత్మ మండల మాజీ ఛైర్మన్ కందనాతి శ్రీనివాసులు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ... ఈనెల 22 వరకు జరిగే అమృత కాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేడు చట్టబద్ధత కల్పించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. ఈ దీక్షల్లో ముగతి కుమార్, హాలహర్వి భాస్కర్, మాచాపురం నాయకులు పి.రవికుమార్, ఎస్.శాంతిరాజు, పెద్ద శాంతిరాజు ఉన్నారు.

ఆరో రోజూ ఎంఆర్‌పిఎస్ రిలే దీక్షలు

ఆదోని : ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం ఆరో రోజూ రిలే దీక్షలు చేపట్టారు. దీక్షలో ఎంఎస్పీ మండల నాయకులు బైచిగేరి తిమ్మన్న, ఎంఆర్‌పిఎస్ టౌన్ నాయకులు సప్పాగు రామాంజి, మండల నాయకులు కంగారి సుధాకర్, టౌన్ నాయకులు వడ్డేమాన్ నాగరాజు దీక్షల్లో కూర్చున్నారు. ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పి.గోవిందరాజులు, ఎంఎస్పీ జిల్లా కోకన్వీనర్ బండారి హనుమంతు, జిల్లా నాయకులు పిఎస్.వీరేష్, ఎంఆర్‌పిఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మాదాస్ జగన్, టౌన్ నాయకులు వి.మణికంఠ, మన్మోహన్ దీక్షలను ప్రారంభించారు. దీక్షకు మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రసాద్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు అమర్ ప్రకాష్ సంఘీభావం తెలిపారు. 18 నుంచి 22 వరకు జరిగే అమృత కాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ఎంపీలతో పార్లమెంట్‌లో ఎస్సీ బిల్లు ప్రస్తావన చేయించాలన్నారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు బండారి గిడ్డయ్య, శివ, పర్ష పాల్గొన్నారు.

పూజలందుకున్న వినాయకుడు

ప్రజాశక్తి - హొళగుంద

వినాయకుడు వీధివీధిన కొలువుదీరి సోమవారం నుంచి పూజలు అందుకుంటున్నాడు. చిన్నపిల్లలు, మహిళలతో సహా పూజల్లో పాల్గొనడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. బుధవారం సాయంత్రం నిమజ్జనం నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

ఎమ్మిగనూరు : పట్టణంలో వినాయక చవితి పండగ సందర్భంగా మంగళవారం జనసేన నాయకులు చల్లా వరుణ్ పట్టణంలోని గురు సిద్ధి వినాయక మండలి ఆహ్వానం మేరకు వెళ్లి ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. వినాయక మండలి సభ్యులు నవీన్, శ్రీరాములు, వీరన్న, ధను, మురళీ, రమేష్ పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకల్లో అపశ్రుతి

- విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

పవన్ కల్యాణ్ (ఫైల్)

వినాయక చవితి పండగ వేడుకల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. సోమవారం రాఘవేంద్ర నగర్ కాలనీలో వినాయక మండపం వద్ద విద్యుత్ కనెక్షన్ ఇవ్వబోయి పవన్ కల్యాణ్ (22) విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు వివరాల మేరకు... రాఘవేంద్ర నగర్‌కు చెందిన లక్ష్మి భాయి, సోమన్న కుమారుడైన పవన్ మిత్రులతో కలిసి చందాలతో వినాయక మండపంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం ఇంటి మీటర్ నుంచి విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు వెళ్లారు. విద్యుదాఘాతానికి గురి కావడంతో గమనించిన స్నేహితులు వెంటనే ధైర్యంగా కనెక్షన్‌ను తొలగించారు. పవన్ స్పృహలో లేకపోవడంతో ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విద్యుదాఘాతంతో మృతి చెందిన పవన్ కల్యాణ్ కుటుంబానికి ఆయా పార్టీల నాయకులు రూ.13 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం సర్పంచి తెల్లబండ్ల భీమయ్య రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు రూ.10 వేలు అందజేశారు. టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, నాయకులు అశోక్ రెడ్డితో కలిసి పవన్ తండ్రి సోమన్నకు రూ.3 వేలు అందజేశారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE :: ADONI.
E.P.131/2018 IN O.S.242/2017

Between:
C. Uligappa . ...Decree-holder
.VS.
U. Ramamurthy. ...Judgement-debtor

SALE

Whereas the Decree-holder in the above E.P. has brought the E.P. schedule property for sale and the above E.P. is posted to 11-10-2023 for sale of the E.P. schedule property. The intending bidders may come and participate in bid in the auction, which will be held on 11-10-2023 between 10.30 a.m. to 5 P.m. before the hon'ble court.

Schedule

Landed property situated within R.D. of Kurnool, S.R.D. of Adoni, in Madire village, with the following particulars:

Survey no.463-A paiki Ac.1.00
[undivided share of J.Dr.]

Boundaries:
East - land of D. Hanumanthu
West - land of Narasimhappa in the same survey number and remaining land of Narasimhulu
North - land of Devarinti Yenkanna
South - land of D. Hanumanthu

D.Hr. value- Rs.2 lakhs
Amin value- Rs.6 lakhs

K. ABDUL RASHEED,
D. SAVITHA RANI,
ADVOCATES FOR D.HR.
ADONI.

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT : ADONI
I.A. No. 1011/2023 IN M.V.O.P. No. 40/2021

B. Ruplamma and Others ...Petitioners
VS
R. Rama Krishnan and 2 Others ... Respondents

NOTICE TO THE RESPONDENTS No.1 and 3

To
Respondent No. 1
R. Rama Krishnan, S/o. T.A. Raja Reddy, Major, Owner of the Vechile, Hindu, H.No. 167, TKV Nagar, Solapuri Aman Koil Street, Thottapalayam, Vellore.
To
Respondent No. 3
S.A. Karemulla, S/o. Haleem Major, Driver, Muslim, H.No. 4-9/5, Balaji Nagar, Chittor Urban - 517 001.

Whereas the above named petitioners filed petition Under Section 166 (1) (c) of Motor Vehicles Act for claiming compensation against respondent No 1 and 3 for the death of the deceased B. Nagendra Naik who died in the accident. Hence you are hereby required to appear before this court on **19-10-2023 at 10-30 AM** in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court order)
V. LAKSHMAIAH, B.Com., B.L.,
Advocate, Yemmigaur Town,
Kurnool Dist. A.P.

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT : ADONI
I.A. No. 1024/2023 IN M.V.O.P. No. 07/2021

B. Lakshmi@B.Lakshmi Bal @ Pikkalamma ...Petitioner
VS
R. Rama Krishnan and 2 Others ... Respondents

NOTICE TO THE RESPONDENTS No.1 and 3

To
Respondent No. 1
R. Rama Krishnan, S/o. T.A. Raja Reddy, Major, Owner of the Vechile, Hindu, H.No. 167, TKV Nagar, Solapuri Aman Koil Street, Thottapalayam, Vellore.
To
Respondent No. 3
S.A. Karemulla, S/o. Haleem Major, Driver, Muslim, H.No. 4-9/5, Balaji Nagar, Chittor Urban - 517 001.

Whereas the above named petitioners filed petition Under Section 166 (1) (a) of Motor Vehicles Act for claiming compensation against you for the injuries sustained by the petitioner, Hence you are hereby required to appear before this court on **19-10-2023 at 10-30 AM** in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court order)
V. LAKSHMAIAH, B.Com., B.L.,
Advocate, Yemmigaur Town,
Kurnool Dist. A.P.

భూమి లేని వ్యవసాయ కార్మికునికి మూడెకరాల భూమి ఇవ్వాలి

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

ప్రజాశక్తి-ఆలూరు

భూమిలేని ప్రతి వ్యవసాయ కార్మికునికీ మూడెకరాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని ఎపి వ్యకాస (బికెఎంయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ కోరారు. సోమవారం ఆలూరులోని ఉమా ఫంక్షన్ హాలులో 21వ ఎపి వ్యకాస జిల్లా మహాసభలు నిర్వహించారు. ముందుగా మహాసభ ఆవరణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి బికెఎంయు జెండాను ఆవిష్కరించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు కృష్ణ, సహాయ కార్యదర్శి భూపేష్ అధ్యక్షత వహించారు. సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గిడ్డయ్య, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్, వ్యకాస (సిపిఎం) జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ మాట్లాడారు. ఈనెల 25, 26, 27న బాపట్లలో వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. 35 మంది జిల్లా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా జె.కష్ణ, ఎం.నబి రసూల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.భూపేష్, ఉపాధ్యక్షులుగా కె.మద్దిలేటి శెట్టి, సి.రాజశేఖర్, వి.నాగరాజు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ డి.భాస్కర్ యాదవ్, కార్యదర్శిగా సోమేశ్వర్ రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, బి.సులోచనమ్మను ఎన్నుకున్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, మండల కార్యదర్శులు విరుపాక్షి, రామాంజనేయులు, కల్లుబావి రాజు, బికెఎంయు తాలూకా కార్యదర్శి వి.రంగన్న, సిద్ధేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి నరసింహులు, బాషా, ఎఐటియుసి నాయకులు శివ పాల్గొన్నారు.

21న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి - చిప్పగిరి

ఈనెల 21న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చిప్పగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విశ్వభారతి క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తారని మండల వైద్యాధికారి జమీల్ అహ్మద్ తెలిపారు. మంగళవారం ఆయన చిప్పగిరిలోని తన ఛాంబర్‌లో మాట్లాడారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రజలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేస్తారని తెలిపారు. మహిళల కోసం ప్రత్యేకంగా క్యాన్సర్ స్పెషలిస్ట్ మహిళా డాక్టర్లు కూడా అందుబాటులో ఉంటారని చెప్పారు. ఏదైనా సహాయం కోసం గ్రామాల్లోని ఎఎన్ఎం, ఆశావర్కర్లను సంప్రదించాలన్నారు. సిహెచ్ఒ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వర్షంలోనూ 'బాబు కోసం' దీక్షలు

- చంద్రబాబు బయటికొచ్చే వరకు పోరాటం
- టిడిపి ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా యువత చేపట్టిన రిలే నిరాహార దీక్షలు వర్షంలోనూ కొనసాగాయి. సోమవారం చంద్రబాబుకు మద్దతుగా 'మేము సైతం' అంటూ టిడిపి ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు 6వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఐటి, సాఫ్ట్ వేర్ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన విజన్ ఉన్న మహా నేత చంద్రబాబు అని కొనియాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు బయటికొచ్చే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ దీక్షకు మద్దతుగా నియోజకవర్గ పరిశీలకులు శివబాల, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్ పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు బాపురం సుధీర్ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చూడి శివమూర్తి, జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, నియోజకవర్గ అధ్యక్షులు శంకర్ నాయక్, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహదేవ్, మంత్రాలయం మండల అధ్యక్షులు మాధవరం సాయికుమార్, కౌతాళం మండల అధ్యక్షులు దొడ్డన్న గౌడ్, ఐ టిడిపి నియోజకవర్గ అధ్యక్షులు సల్మాన్ రాజు, వక్రాని కృష్ణ, భూంపల్లి నీలకంఠ, రామచంద్ర నాయుడు, లక్మారి చిదానంద, దుద్ది నాగేష్, బసలదొడ్డి కృష్ణ, పెద్దభూంపల్లి హనుమంతు, రామకృష్ణ, చిలకలడోణ బసవరాజు, శివకుమార్, బెళగల్ నాగరాజు, సీతారాముడు, చిన్నతుంబళం శివ, దొడ్డి రామాంజినేయులు, రంగాపురం చిన్న, చింతకుంట రామయ్య, కంపాడు హనుమన్న, పల్లెపాడు శేఖర్, నరసయ్య, కోసిగి రాజశేఖర్, తిప్పలదొడ్డి శ్రీరాములు, మైబు, వగరూరు లింగప్ప, అగసనూరు అంజినిరెడ్డి, మహదేవ్, దొడ్డి గడ్డం వీరేష్ దీక్షలో కుర్చున్నారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, చిన్నభూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచి కృష్ణా రెడ్డి, పెద్దభూంపల్లి జనార్ధన్, నాడిగేని వీరారెడ్డి, ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు మారెప్ప, ఏబు, ఉరుకుందు, సురేంద్ర, బెళగల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచి రామయ్య, గుండేష్, ఉసేని, తెలుగు యువత కర్నూలు జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కూమర్, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, వట్టేప్ప గారి నరసింహులు, మేకల నరసింహులు, ఐ టిడిపి మంజునాథ్, దుద్ది ఉసేని, షఫి, దొడ్డి రంగారెడ్డి, శ్యామ్ సందర్ పాల్గొన్నారు.

చంద్రబాబు విజన్ కలిగిన మహా నేత : చంద్రబాబు ఒక విజన్ కలిగిన మహా నేత అని రాఘవేంద్రస్వామి దర్శనార్థమై బెంగళూరు నుంచి మంత్రాలయం వచ్చిన భక్తులు సుధీర్, శారద పేర్కొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షకు మద్దతుగా నిలిచారు. **ఆదోని**లో బాబుకు అండగా 'మేము సైతమ'ంటూ తెలుగు మహిళలు కదం తొక్కారు. మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దొడ్డనకేరి సర్పంచి పార్వతమ్మ, విజయలక్ష్మి, రమీజా, అంజుగాంది, రాజేశ్వరి, నూర్జహాన్, ఉమామహేశ్వరి, స్వప్న, శ్రీదేవి, అయ్యమ్మలు దీక్షల్లో కూర్చున్నారు. అంతకుముందు ఆదోని నియోజకవర్గ మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు 200 అడుగుల నల్ల జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, అబ్జర్వర్ గాజుల ఆదెన్న మాట్లాడుతూ... రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి వస్తుందనే భయంతోనే కక్షతో అక్రమ కేసులు పెట్టి బాబును అరెస్టు చేయించారని తెలిపారు. మహిళలు ధనలక్ష్మి, నీరజ, సర్యమ్మ, శాంతి, ఈరమ్మ, జ్యోతమ్మ మద్దతు తెలిపారు. నాయకులు రామస్వామి, బుద్ధారెడ్డి, తిమ్మప్ప, వెంకటేష్, రంగస్వామి నాయుడు, మల్లికార్జున, వీరేష్ ఉన్నారు. **ఆలూరు**లో టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా బయటకు రావాలని ముస్లిం, మైనార్టీలు ప్రార్థనలు చేశారు. టిడిపి మైనార్టీ నాయకులు మాలిక్, గజ్జెళ్లి మాబు సాబ్, నబిరసూల్, జిలాన్ బాష, పీరన్న, బషీర్ అహ్మద్, రాజా సాబ్, మోహన్, ఎంపిటిసి రహంతుల్లా, షేక్షావలీ, బషీర్ పాల్గొన్నారు.

ఆదోనిలో మాట్లాడుతున్న ఉమాపతి నాయుడు

ఆలూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

గుంతల రోడ్లను చూసేందుకు సిద్ధం

- దందాల్లో భాగం లేదని ప్రమాణం చేయగలవా..?
- ఎమ్మెల్యేకు తిక్కారెడ్డి సవాల్

ప్రజాశక్తి - మంత్రాలయం

గుంతలు పడిన రోడ్లపై ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డితో చూసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి సవాల్ విసిరారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మంగళవారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో తెలుగు రైతు, జనసేన ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. 'మేము గొప్ప' అని చెప్పుకోవడం మానేసి నియోజకవర్గ అభివృద్ధి గురించి చెప్పాలని కోరారు. మాలపల్లి నుంచి ఎమ్మిగనూరుకు, కోసిగి నుంచి హాల్వికి, ఉరుకుంద నుంచి హాల్వికి గుంతలు పడిన రోడ్లపై ప్రయాణించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా డబ్బులు, ఉరుకుందు ఈరన్న దేవాలయం వివిధ టెండర్లలో వచ్చిన డబ్బు, చేపల చెరువుల ద్వారా వచ్చిన డబ్బు, తినలేదని ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం వద్ద ప్రమాణం చేయాలని ఎమ్మెల్యేకు సవాల్ విసిరారు. పులికనుమ ప్రాజెక్టు తాను చంద్రబాబు నాయుడితో మాట్లాడి నిధులు విడుదల చేయిచామని తెలిపారు. కౌతాళం మండలం ఎరిగేరలోనే కాదు... అనేక చోట్ల భూ దందా జరిగిందని, వివరాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. వ్యక్తిగత విషయాల జోలికి వస్తే తాను కూడా వ్యక్తిగత జీవితాలను బయటకు తెస్తానని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడాన్ని ఆపలేరని, నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా తాను గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు శివబాల, రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జీ బి.లక్ష్మన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నరవ రమాకాంత్ రెడ్డి

ఎస్ఎఫ్ఐ నాయకుల నిర్బంధం

ప్రజాశక్తి - ఆదోని

ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటున్నారని ముందస్తు సమాచారంతో ఆదోనిలో పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం రాత్రి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులును అదుపులోకి తీసుకున్నారు. ఆదోని శివారులోని పర్వతాపురం కాలనీలో నివాసముంటున్న శ్రీనివాసులు ఇంటికి వన్‌టౌన్ పోలీసులు వెళ్లి అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మంగళవారం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదని తెలిపారు. అక్రమ అరెస్టులతో ప్రశ్నించే వారిని అణిచివేయాలన్న ఆలోచన విధానాన్ని ముఖ్యమంత్రి జగన్ మార్చుకోవాలని తెలిపారు. లేకపోతే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్

మార్పును గమనించండి

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- 77 చెరువులకు నీటి విడుదల ప్రారంభం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి /కర్నూలు కలెక్టరేట్

ప్రతి గ్రామంలోనూ పాలన మారిందని, మార్పును గమనించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించారు. తొలుత ఓర్వకల్లు విమానాశ్రయం నుండి కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలం ఆలంకొండ హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 77 చెరువులకు నీటిని మంగళవారం సీఎం జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా విడుదల చేశారు. కృష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద రూ.253.72 కోట్ల వ్యయంతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని సీఎం ప్రారంభించారు. ముందుగా పంప్ హౌస్ ప్రవేశద్వారం వద్ద ఏర్పాటు చేసిన కర్నూలు – నంద్యాల జిల్లాల పశ్చిమ ప్రాంత 77 చెరువులకు హంద్రీ నీవా సుజల స్రవంతి కాలువ నుండి సాగు, త్రాగు నీరు అందించు పథకానికి సంబంధించిన పైలాన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అక్కడే ప్రాజెక్ట్ కి సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, మ్యాప్‌ను పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏఏ మండలాలకు నీరు ఎలా సరఫరా అవుతుందనే విషయాలను, పంపింగ్ కెపాసిటీతో పాటు ఇతర వివరాలను ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం నీటిని విడుదలకు సంబంధించిన ప్యానెల్ బోర్డ్‌ను స్విచ్చాన్ చేశారు. ఈ సందర్భంగా నీటి వివరాలను జలవనరుల శాఖ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ రెడ్డి శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా నంద్యాల జిల్లా డోన్ చేరుకుని అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ప్రతిపక్షాలు చెప్పే అబద్ధాలు నమ్మవద్దని, గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి మార్పును ప్రజలు గమనించాలని కోరారు. 77 చెరువులకు 90 రోజుల్లో 1.42 టీఎంసీల నీటిని నింపే కార్యక్రమం చేపడుతున్నామన్నారు. పక్కనే శ్రీశైలం ఉన్నా మెట్ట ప్రాంతాలకు నీరందని పరిస్థితి అని, అంతటి దారుణ స్థితి ఉన్నా గతంలో ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఎన్నికల ముందు మోసం చేసేందుకు జీఓ ఇచ్చారని, తాము నాలుగేళ్లలో చెరువులకు నీళ్ళు నింపే ప్రాజెక్టును జాతికి అంకితం చేసామని చెప్పారు. అనేక రకాలుగా ఉపయోగపడుతున్న గాజులదిన్నే ప్రాజెక్టు సామర్థ్యం పెంచామన్నారు. అదనంగా నీళ్ళు కేటాయించామన్నారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు రూ.300 కోట్ల కుంభకోణం చేస్తే చట్టం తనపని తాను చేసుకుంటూ పోతే నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షం చేసిన తప్పులు రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంఛార్జి మంత్రి అంజాద్ బాషా, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపిలు పోచా బ్రహ్మానందరెడ్డి, సంజీవ్ కుమార్, కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్లు జి.సజన, మనజీర్ జిలానీ సమూన్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్సీలు ఇస్సాక్, రామ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలని సీపీఎం నిరసన

డోన్ నియోజకవర్గంలో పలు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సీపీఎం నాయకులు సీఎం సభలో నిరసన తెలిపారు. ఒక్కసారిగా ఎర్రజెండాలు పైకి లేపి నిరసన తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సీపీఎం నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, చిత్రంలో ఎంపి, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్ తదితరులు

ఘనంగా స్వాగతం...వీడ్కోలు

తిరుపతి రేణిగుంట ఎయిర్ పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో మంగళవారం ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు ఉదయం 10.10 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. సీఎంకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, డిఐజి సెంథిల్ కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, శిల్పా చక్రపాణి రెడ్డి, తోగురు ఆర్థర్, డా .సుధాకర్, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం 2.23 గంటలకు చేరుకున్నారు, అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుంచి గన్నవరం ఎయిర్పోర్ట్ కి రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుగు ప్రయాణమయ్యారు.

సిఎంతో కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, జెసి, చిత్రంలో మంత్రి బుగ్గన, శ్రీరాములు తదితరులు

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

ఈ నెల 20 నుంచి సచివాలయాల్లో వినతులు- 25న మండల కేంద్రంలో ధర్నాలు : ఏపి రైతు సంఘం, వ్యకాసం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావంతో కరువు ఛాయలు నెలకొన్నప్పటికీ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, తక్షణమే ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక భరత్ కాంప్లెక్స్‌లో రైతు సంఘం నాలుగు మండలాల బాధ్యులతో సమావేశం రైతు సంఘం జిల్లా నాయకులు బెస్తరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్, వ్యాకాస జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నెలకొన్న అన్ని ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయమైన పంటలకు అవసరమైన విత్తనాలను 90 శాతం సబ్సిడీతో అందించాలని, పంటలు వేసి నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. రైతులు, కౌలు రైతులకు అన్ని రకాల రుణమాఫీ చేయాలన్నారు. వ్యవసాయ కూలీలు, పేద రైతులకు జీవనోపాధి కోసం ఉపాధి హామీ పథకం 100 రోజులు అదనంగా పనులు కల్పించి, కరువు సహాయం కింద ప్రతి వ్యవసాయ కూలీ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. కరువు సహాయ చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలను చైతన్యపరిచి రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు సచివాలయాల్లో రైతాంగ సమస్యలపై వ్యక్తిగత అర్జీలను ఇవ్వా లని, 25న తాసిల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పకీర్ సాహెబ్, రైతు సంఘం నాయకులు, రామకష్ణ, రమణయ్య, ఏసన్న, లింగన్న, రామిరెడ్డి, నాగభూషణం, నరసింహుడు, శేఖర్, హరి నాయుడు,కెవిపిఎస్ నాయకురాలు ఉషనమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

సభకు రమ్మని.. అరెస్టునా..

- అంగన్వాడి జిల్లా అధ్యక్షులు షేబా రాణి.

ప్రజాశక్తి - బేతంచర్ల

జెసేబారాణిని అరెస్టు చేసిన బేతంచెర్ల పోలీసులు

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సభకు అంగన్వాడీ టీచర్లను ఆయాలను రమ్మని చెప్పి, అందుకు సిద్ధపడుతుండగా ఉదయం ఆరున్నర గంటలకు పోలీసులను ఇంటి దగ్గరికి పంపించి అరెస్ట్ చేయడం న్యాయమేనా అని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేబ రాణి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆమె మాట్లాడుతూ డోను నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు అంగన్వాడీ టీచర్లను ఆయాలను తప్పకుండా అంగన్వాడి సెంటర్లను బంద్ చేసి హాజరుకమ్మని గత రెండు రోజులుగా మెసేజ్లు పెడుతూ సమాచారం ఇవ్వడం జరిగిందని, అందుకు అంగన్వాడీ టీచర్లు ఆయాలు సిద్ధపడుతుండగా పోలీసులను పంపి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచడం సరికాదన్నారు. అంగన్వాడి సమస్యల పైన అంగన్వాడి సిబ్బంది, స్థానిక తాసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి వినతి పత్రం సమర్పించి వస్తాము అని సంబంధిత సూపర్వైజర్లు సిడిపిఓ లను ఒక గంట పర్మిషన్ అడిగితే ఇవ్వరు గాని, ఇప్పుడైతే ఏకంగా అంగన్వాడీ సెంటర్లలో బంద్ చేయండి అని చెప్పడం ఇది సబబేనా అని అన్నారు. ఏదిఏమైనా అంగన్వాడీల పట్ల అటు ప్రభుత్వానికి ఇటు వైసీపీ అధికారులకు సవతి తల్లి ప్రేమ చూపించడం సరైనది కాదని, ఇదే పరిస్థితి భవిష్యత్తులో కొనసాగితే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమించాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు.

కరువు ప్రాంతంగా ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి-డోన్

డోన్ నియోజకవర్గన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సీఎం బహిరంగ సభలో సిపిఎం ఆధ్వర్యంలో ఫ్లకార్డులను పట్టుకొని నిరసన తెలిపారు. బహిరంగ సభ లోని రెండోవ బారిగేట్‌లో నిరసన తెలియజేస్తున్న సిపి ఎం మండల కార్యదర్శి కోయలకొండ నాగరా జు, సిపిఎం నాయకులు నక్కి హరి, ఇర్ఫానబేగం, షాబానా, అశోక్, రామలింగంలను పోలీసులు అ దుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

సీఎం బహిరంగ సభలో సిపిఎం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

టిడిపి ఆదరణను ఓర్వలేక అక్రమ కేసులు : బిసి

రిలే నిరాహార దీక్ష చేస్తున్న తెలుగు యువత నాయకులకు సంఘీభావం తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె

చంద్రబాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి రాష్ట్రంలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుండడంతో ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయం సమీపంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షలకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి, ఆయన సతీమణి బిసి ఇందిరాలు సంఘీభావం తెలిపి తెలుగు యువత నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్ టాప్ కలాం తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్:** నంద్యాల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 7వ రోజు రైతు సంఘ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలను ప్రారంభింభించి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడారు. **బేతంచర్ల**: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలను మంగళవారం నాడు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, మాజీ జెడ్పిటిసి బుగ్గన ప్రసన్నలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిరాహారదీక్షల్లో బేతంచర్ల మండల సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, గౌరవ సలహాదారుడు, తిరుమలేష్ చౌదరి,బేతంచేర్ల పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నాం సుధాకర్, మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి రాజగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రామగోపాల్, **మిగతా 6వ పేజీలో...**

గణేష్ సదన్ ను ప్రారంభించిన దేవదాయ శాఖ మంత్రి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలోని దేవస్థానం అతిథి గృహం గణేష్ సదన్‌ను దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు. దేవస్థానం సుమారు రూ.50 కోట్ల ఖర్చు చేసి గణేష్ సదన్‌ను నిర్మించిన మూడు బ్లాకుల గల ఈ సదన్ లో 200 గదులు ఉన్నాయి. సూట్ రూమ్‌లు, గదులు, కలవు ఈ నిర్మాణంలో గదుల దాతలు ఉన్నారు. భక్తుల వసతి సౌకర్యార్థమై ఈ సదన్‌ను నిర్మించారు.

21న దేహదారుడ్య పరీక్షలకు అప్పీల్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎస్సై దేహదారుడ్య పరీక్షలలో అభ్యర్థులు ఎవరైనా సమస్యలపై అప్పీల్ చేసుకుని, రిక్విజేసేన్ లెటర్ రాసి ఈ నెల 21న కర్నూలు ఏపీఎస్పి 2వ బెటాలియన్‌లో హాజరు కావాలని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగష్టు 25 వ తేది నుండి ఇప్పటి వరకు దేహదారుడ్య పరీక్షలకు హాజరు కాని ఎస్సై అభ్యర్డులు సెప్టెంబర్ 20వ తేదిన హాజరు కావచ్చునని ఆయన తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదిన వర్షం కారణంగా రాని పురుష అభ్యర్థులు, అప్పీలు చేసుకున్న పురుషులు, మహిళ అభ్యర్థులు సెప్టెంబర్ 21 వ తేదిన హాజరు కాగలరని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 5 వ తేది వర్షం కారణంగా రాని ఎస్సై అభ్యర్డులు సెప్టెంబర్ 22 తేది న హాజరు కావాలని డిఐజి తెలిపారు.

మహానందిలో ఎలుగుబంటి సంచారం

ప్రజాశక్తి - మహానంది

మహానంది ఆలయ పరిధిలోని పాత దేవస్థానం కార్యాలయం గేటు ముం దు సోమ వారం తెల్లవారు జామున ఎలుగుబంటి సంచరించినట్టు స్థానికులు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 4.30 గంటలకు అర్చకులు విధులకు వెళ్తున్న సమయంలో రోడ్డుకు అడ్డంగా వుండటం తో స్థానికులు గుంపులుగా చేరి కేకలు వేయడం తో అడవి లోకి వెళ్ళింది అనీ గ్రామస్తులు తెలిపారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు పాత వివేకానంద గురుకుల విద్యాలయం మైదానం లో సంచరిస్తున్న ఎలుగుబంటిని చూసి స్థానికులు కేకలు వేయడంతో అడవిలోకి వెళ్ళినట్టు అక్కడి స్థానికులు తెలిపారు. మహానంది ఆలయ అధికారులు అటవి శాఖ అధికారులకు విషయం తెలిపి దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు గుంపులుగా వెళ్ళవలసిందిగా మైకుల ద్వారా సూచనలు జాగ్రత్తలు తెలిపారు. స్థానికులు ఎలుగుబంటి సంచార తో తీవ్ర బయబ్రంతులకు గురియవుతున్నరు. అటవీ శాఖ అధికారులు

కొలువుదీరిన గణనాథులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఏవో శ్రీనివాసులు తదితరులు

జిల్లాలో గణనాదులు కొలువు దీరారు..వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజా కార్యక్రమం న్ని ఏఓ శ్రీనివాసులు తదితర సిబ్బందితో కలిసి నిర్వహించారు. అలాగే సంజీవ నగర్‌లోని రామాలయం లో ఈ సంవత్సరం శ్రీ ఇక్షుదండమహా గణపతి స్వామిగా బెంగళూరు చెరుకు గడలతో తమరు గింజలతో తయారైన మఖానితో స్వామి వారి ముఖం, హస్తాలు, పాదాలు, మును పెన్నడు ఎవరూ, ఎక్కడ చేయని విధంగా ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి వినాయక విగ్రహాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. శ్రీ ఇక్షుదండ మహాగణపతి స్వామి వారికీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ప్రముఖులు సాయిరాం, డా. రవి కృష్ణ, రామకృష్ణ రెడ్డి విద్యాసంస్థల అధినేత రామకృష్ణ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. బాలాజీ కాంప్లెక్స్‌లో శ్రీ వరసిద్ధి వినాయక చవితి 73వ వార్షికోత్సవం పేరుతో ఉత్సవాలను శ్రీమతి కశెట్టి సుబ్బమ్మ, బాలాజీ మార్చంట్స్ కల్యాణ మండపంలో అక్కడి ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నంద్యాల లోని పలు విధుల్లో భక్తులు వినాయకులు కొలువుదీరిన మండపాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. **అవుకు** : మండలంలో వినాయక చవితి వేడుకలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. పట్టణంలోని ముస్లిం వీధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద బనగానపల్లె శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. నంద్యాల జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముడియం చంద్రారెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేతో పాటు చల్లా కుటుంబ సభ్యులైన చల్లా రాజశేఖర్ రెడ్డి, యువ నాయకుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డి చల్ల కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది. అనంతరం మెట్టుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఎమ్మెల్యే పూజలను నిర్వహించారు. అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, కాటసాని ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల:** పెట్టికోటలో గ్రామంలో వినాయక ఉత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయా మండపాల ఉత్సవ కమిటీ సభ్యులుజిల్లా పరిషత్ చైర్మన్‌ను సన్మానించారు. ఉత్సవ కమిటీ సభ్యులను చైర్మన్ అభినందనలు తెలిపారు. మండలంలోని మొత్తం దాదాపు 200 పైనే విగ్రహాల ఏర్పాటు చేశారు. **బనగానపల్లె** : వినాయక చవితి వేడుకలను ప్రజలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని పెండేకంటి నగర్ లో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైసీపీ నియోజకవర్గ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ దొనపాటి యాగంటి రెడ్డి యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వంగల పరమేశ్వర రెడ్డి, నంది పైపుల రామచంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో కొలువుదీరిన గణనాథునికి వైసీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, బోయపేటలో కొలువుదిరిన గణనాథునికి వైసీపీ యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **బీసీ దంపతుల ప్రత్యేక పూజలు** : మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ,ఆయన సతీమణి బిసి ఇందిరాలు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని కరెంట్ ఆఫీస్ వద్ద కొలువుదిరిన గణనాథునికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తెలుగుపేట, ఎరుకలి పేట, ఎస్సీ కాలనీ, మండలంలోని ఇల్లూరు కొత్తపేట గ్రామంలో వినాయకుని విగ్రహంలకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా ప్రత్యేక పూజలు నిర్వహించారు. **సంజామల** : మండలంలో పలు గ్రామాలలో వినాయక విగ్రహాలను కూర్చోబెట్టారు. సంజామలలో 11 విగ్రహాలు, కానాలలో ఆరు విగ్రహాలు, గిద్దలూరులో ఏడు విగ్రహాలు నిలబెట్టారు. ఈ సంవత్సరం ఎక్కువ విగ్రహాలను కూర్చోబెట్టి పూజలు నిర్వహించారు. **రుద్రవరం** : మండలంలోని వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో కొలువైన వినాయకునికి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి నగరం గ్రామంలో కొలువైన వినాయకునికి వైసీపీ నాయకుడు సవరం నాగ ముని ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు సవరం నాగ ముని మాట్లాడుతూ అన్ని కష్టాలు తొలగిపోయి మంచి వర్షాలు కురవాలని పూజించామన్నారు. పూజా కార్యక్రమంలో **మిగతా 6వ పేజీలో...**

గణనాధుని వద్ద పూజలు చేస్తున్న శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి



కొలిమిగుండ్ల : వినాయక చవితి ఉత్సవాలలో జడ్పీ చైర్మన్

గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

మాట్లాడుతున్న జె. లక్ష్మి నరసింహ యాదవ్

ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ మళ్లీ నిర్వహించాలి

- కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు జె. లక్ష్మి నరసింహ యాదవ్

పజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎంబిబిఎస్ కౌన్సిలింగ్‌లో రిజర్వేషన్ విద్యార్థులకు అన్యాయం చేసిన వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను తక్షణమే భర్తరఫ్ చేసి మళ్ళీ కౌన్సిలింగ్ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు జె. లక్ష్మి నరసింహ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రిజర్వేషన్ విద్యార్థులకు జరిగిన అన్యాయాన్ని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ విద్యార్థులు జరిగిన అన్యాయాన్ని సవరించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సుప్రీం కోర్టు నిబంధనల మేరకు మొదట ఓపెన్ కేటగిరి సీట్లను కేవలం ప్రతిభ ఆధారంగా భర్తీ చేయాల్సి ఉండగా 54 వేల ర్యాంక్ పొందిన బీసీ అభ్యర్థికి రిజర్వేషన్ కేటగిరిలో సీటు కేటాయించి 62 వేల ర్యాంక్ పొందిన అభ్యర్థికి ఓపెన్ కేటగిరిలో ఏ విధంగా కేటాయి స్తారని ఆయన ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రెండవ దశ ఎంబిబిఎస్ అడ్మిషన్స్‌ను తక్షణమే రద్దు చేసి నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం లోపల ఈ సమస్యను పరిష్కారం చేయకపోతే విజయవాడ వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ దగ్గర దీక్షలు చేపడతానని లక్ష్మీ నరసింహ యాదవ్ హెచ్చరించారు.

గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-డోన్

చెరువు దగ్గర క్లీనింగ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

గణేష్ నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. మంగళవారం డోన్ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తో చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ మాట్లాడుతూ నిమజ్జన ఘాట్లో ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలియజేశారు. పట్టణ ప్రజలు పోలీస్ వారి కి ప్రజలు సహకరించి నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. బుధవారం ఉదయం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు గణేష్ మండపాలు ఏర్పాటు చేసినటువంటి వారు ఉదయం 9 గంటలకు మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని నిమజ్జనానికి కావలసినటువంటి రూట్ మ్యాప్ ను విధి విధానాలను ఈ మీటింగ్ నందు తెలియజేస్తామని తెలిపారు.

నేడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్స్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఉదయం 10 గంటలనుండి నియోజకవర్గ స్థాయి అండర్ 14/17 బాల, బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు ఎస్జిఎఫ్ నిర్వహణ కమిటీ మంగళవారం నాడు ప్రకటనలో తెలిపింది. నియోజకవర్గ పరిధిలోని మండలాల నుండి సెలెక్ట్ అయిన క్రీడాకారులు పాల్గొనాలని కమిటీ పేర్కొంది.

జిల్లాస్థాయి క్రీడల్లో గౌతం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి క్రీడా ఎంపిక పోటీల్లో ఆళ్లగడ్డ గౌతమ్ స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. షటిల్ బ్యాడ్మింటన్లో విజయలక్ష్మి, ఫాతిమా ప్రతిభ కనబరిచారు. షాట్ పుట్, లాంగ్ జంప్లో భాస్కర్ ప్రతిభ సాధించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నయ్య వారిని అభినందించారు. అనంతరం చెన్నయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంత అవసరమని అన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని జువ్వాజి సుంకన్న సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తిశేషులు కే. మనో రాజు గారి 16వ వర్ధంతి సందర్భంగా దాత కే.శ్యామలమ్మ వారి కుమారుడు సురేష్ బాబు కోడలు రామతులసి ఆధ్వర్యంలో మంగళవారం నాడు పట్టణంలోని నిరాశ్రయుల వసతి గృహం నందు వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ వృద్ధులకు, నిరాశ్రయులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎలాంటి ఆధారం లేని నిరాశ్రయులకు పట్టెడు అన్నం పెట్టడంలో ఎంతో సంతోషం ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ తల్లి తండ్రి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాజి సుంకన్న సేవా సమితి శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దేశెట్టి శ్రీనివాసులు, బజాజ్ రంగస్వామి, మల్యాల శివ శంకర్, శెట్టి మాన్ మధు యాదవ్, శంకరరావు విజయ్ యాదవ్, కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరనున్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ?

- మళ్లీ సొంతగూటికేనా....! ?

ప్రజాశక్తి - నందికొట్కూరు

నంద్యాల జిల్లాకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిడిపిలో చేరుతారనే చర్చనడుస్తోంది. రెండు సార్లు నందికొట్కూరు నియోజకవర్గంలో టిడిపి తరుపున పోటీ చేసి విజయం సాధించారు. కాలక్రమంలో ఆయన సొంత పార్టీని స్థాపించారు. ఎప్పటికప్పుడు రాజకీయ భూమిక మార్చుతూ వచ్చారు. ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతున్నట్లు చెబుతున్నా ఆ పార్టీ స్థానం ఆయన వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేసింది. బిజెపిలో కేంద్రంగా వ్యవహరిస్తున్న ఆయన కూతురు మీనా న్న ఎన్నో దున్నారనే ప్రశ్నలు ఎదురయ్యాయి. అదేఆయన నిర్ణయమని నేను బిజెపిలో ఉన్నానని ప్రకటించుకున్నారు. ఆయన మళ్లీ టిడిపిలో చేరుతున్నట్లు కార్యకర్తలు చర్చిస్తున్నారు.

పగిడ్యాల మండలం ముచ్చుమర్రికి చెందిన ఆయన మాజీ మంత్రి బైరెడ్డి శేషశయనారెడ్డి, సుశీలమ్మ దంపతుల మొదటి సంతానం. 1994, 1999లలో అసెంబ్లీ ఎన్నికల్లో నందికొట్కూరు నుంచి టిడిపి తరుపున విజయం సాధించారు. ఆ తరువాత 2004లో ప్రత్యర్థి గౌరు చరితారెడ్డిపై పోటీ చేసి పరాజయంపాలయ్యారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నందికొట్కూరు 2009లో ఎస్సి రిజర్వుడు కావడంతో పాణ్యం నియోజకవర్గం నుండి బైరెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. 2012 సెప్టెంబర్లో తెలుగుదేశం పార్టీని వీడి రాయలసీమ ప్రత్యేక రాష్ట్రం కోసం రాయలసీమ పరిరక్షణ సమితిని ఏర్పాటు చేశారు. రాష్ట్ర విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన వారిలో ఆయనొకరు. రాయలసీమలో 4 నెలలపాటు 300 కిలోమీటర్ల దూరం ట్రాక్టర్ యాత్ర చేశారు. నేటికీ రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, అవసరమైతే ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని వాదిస్తున్నారాయన.

రాయలసీమ పరిరక్షణ సమితిని స్థాపించి సీమకు జరుగుతున్న అన్యాయంపై విస్తృతంగా ప్రచారం చేశారు. సీమవెనుక బాటుపై ఒంటరిగానే పోరాడుతూ వచ్చారు. రాయలసీమ ప్రజల్లో అంతగా ఆదరణ లేక దుకాణం మూసేశారు. ఆ తర్వాత 2018లో కాంగ్రెస్లో చేరారు. ప్రజల్లో కాంగ్రెస్ విశ్వాసాన్ని కోల్పోయిందని 2019 ఎన్నికల ముందు బైరెడ్డి తిరిగి టిడిపి వైపు వచ్చారు. రాజకీయ ప్రత్యర్థులుగా పేరొందిన బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌరువెంకటరెడ్డిలు ఇద్దరూ ఎన్నికల్లో కలిసి పనిచేశారు. అయితే జగన్ ఒక్క ఛాన్స్ నినాదం వర్కౌట్ కావడంతో జిల్లా అంతా ఫ్యాన్ గాలి వీచింది. ఎన్నికల తర్వాత ప్రధాని మోదీతో దేశ అభివృద్ధి సాధ్యమంటూ క్యాడర్ను నమ్మించి కూతురు శబరితో పాటు బిజెపిలో చేరారు. ఎలాంటి అభివృద్ధి లేదని కినుక వహించారు. స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే ఆయన ప్రస్తుత రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్గా ఉన్నారు. మేధావులు, ప్రజా సంఘాలను కలుపుకొని రాయలసీమ స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సీమ వెనుకబాటుతనంపై పోరాడుతున్నట్లు అప్పుడప్పుడూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. టిడిపిలోకి వెళ్లమని ఆయన క్యాడర్ నుండి ఒత్తిడి పెరిగిందని సమాచారం. ప్రస్తుతానికి ఈ అంశంపై బైరెడ్డి సైలెంట్గా ఉన్నా.. అనుచర వర్గానికి మాత్రం కొంచెం ఓపికతో ఉండండి అంతా మంచే జరుగుతుందని స్పష్టంగా చెబుతూ వస్తున్నారు. బైరెడ్డి పార్టీ మారిన తర్వాత తనపై అభిమానం ఏ టికెట్ విషయంపై ఉండనుందన్న అంశం పక్కన పెడితే... స్వతంత్రంగానే నిర్ణయాలు వదిలి క్యాడర్కు ఒక భరోసా కలిగించేలా వ్యవహిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు.

కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

బటర్ ఫ్లై లైట్లు రిపేరు చేసి ప్రజలను ప్రమాదాల నుంచి కాపాడండి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని కేజీ రోడ్డు వెంబడి ఉన్న బటర్ ఫ్లై లైట్లు రిపేరు చేసి ప్రధాన కూడళ్లలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదాల భారీ నుంచి కాపాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, పట్టణ నాయకులు డి. రామ్ నాయక్, ఏ. సురేంద్ర, దినేష్ లు సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావుకు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ఏరియాలలో,మెయిన్ రోడ్డు వెంబడి 86 బటర్ ఫ్లై లైట్లు బిగించారని, అందులో 12 స్తంభాలు పడిపోవడం జరిగిందని, ఐదు స్తంభాలకు లైట్లు లేవు కొన్ని స్తంభాలకు లైట్లు ఉన్నా అవి ఆకాశం వైపు రోడ్డుకు ఆకాశానికి మధ్య ఎటువంటి పరిస్థితిలో లైట్లు లేవు అన్నారు. కావున బటర్ ఫ్లై లైట్లను వెంటనే రిపేరు చేసి పట్టణ ప్రజలను ప్రమాదాల భారీ నుంచి కాపాడాలని కోరారు. ఈ రోడ్డు వెంబడి మన రాష్ట్ర రాజధాని అమరావతికి పక్క రాష్ట్రం బెంగళూరు ఇతర రాష్ట్రాలకు ప్రతిరోజు వేలాది వాహనాలు వెళ్తూ ఉంటాయని, సెంట్రల్ లైటింగ్ పెద్ద లైట్లు వేయాలని కోరారు. అలాగే పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న కాలనీలోకి అనుగుణంగా అన్ని వీధులలో ప్రధాన కూడలిలో సెంటర్లో పెద్ద ఎల్ఈడి లైట్లు వేయాలని అన్నారు. పట్టణ ప్రజలు ఉదయం పూట తమ ఆరోగ్యాలు కాపాడుకోవడానికి కేజీ రోడ్డు వెంబడి తమ ప్రాణాలుఅరచేతిలో పెట్టుకొని వాకింగ్ చేస్తూ ఉన్నారు. కాబట్టి కేజీ రోడ్డు వెంబడి ఉన్నటువంటి వీధిలైట్లను ప్రతిరోజు మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు వెలిగించాలని అదేవిధంగా ఇంద్రానగర్ చివర్లో అయ్యప్ప స్వామి గుడి దగ్గర రెండు కొత్త వీధిలైట్లు పెద్ద వేయాలని, శ్రీశైలం రోడ్డులోని పితిరి వాగు దగ్గర రోడ్డు చివర రెండు పెద్ద లైట్లు వేయాలని మున్సిపల్ కమిషనర్ను వారు కోరారు. కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలో ఎలక్ట్రీషన్లను పెట్టుకొని పట్టణంలో పర్యటించి ప్రధాన కూడళ్లలో లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వైసిపి అన్ని విభాగాల్లో యువతకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసిపిలో అన్ని విభాగాల్లో యువతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఉన్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. సోమ వారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో నూతనంగా వైసిపి మండల కన్వీనర్గా ఎన్నికైన పసుపల మాజీ సర్పంచ్ సన్నల జనార్దన్ రెడ్డిని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ నాయకులు కార్యకర్తలు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు పలుకూరు గ్రామానికి చెందిన యువకుడు గుండం నాగేశ్వర రెడ్డి మండల వైసిపి పార్టీ కన్వీనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టి 2019 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడానికి నిత్యం అహర్నిశలు కృషిచేసి యువతను ముందు వుండి నడిపించడం జరిగిందని తెలిపారు. 2024 ఎన్నికల్లో పసుపుల గ్రామానికి చెందిన సన్నల జనార్దన్ రెడ్డి కూడా గుండం నాగేశ్వర రెడ్డి వలె యువతను ముందు ఉండి నడిపించి మళ్లీ వైసిపి జెండా రెపరెపలాడిం చాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పదవుల్లో యువకులకు పెద్దపీట చేస్తున్నట్లు తెలిపారు. వైసిపి అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో గ్రామ నాయకులతో కలిసి ప్రతి ఇంటింటికి తీసుకువెళ్లి వివరించాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిద్ధంగా ఉండాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి, యాగంటి దేవస్థానం చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, పసుపల గ్రామ సర్పంచ్ మూల మోహన్ బాబు గౌడ్, నాయకులు జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, మీరాపురం మనోహర్ రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహ్మద్ హుస్సేన్, ఈశ్వర్ నాయక్, నారాయణ, మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి మండల కన్వీనర్ గా ఎన్నికైన జనార్దన్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు

గురుకులంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలు అమర్చినట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణమ్మ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గురుకుల పాఠశాలలో 19 సీసీ కెమెరాలు అమర్చినట్లు ఆమె తెలిపారు. డైనింగ్ హాల్లో 3, కిచెన్ లో 1, డార్మెంటరీ లో 7, క్యాంపస్ లో 1, ప్రధాన ముఖ ద్వారం వద్ద 1, పాఠశాల భవనంలో ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాట్ల వల్ల పాఠశాలలో ఏమి జరుగుతుందోనని పూర్తిగా బయటపడుతుందని ఆమె తెలిపారు.

టిడిపి ఆదరణను ఓర్వలేక అక్రమ కేసులు : బిసి

(5వ పేజీ తరువాయి...) అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూరు :** ఆత్మకూరులో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు 7వ రోజు చేపట్టిన రిలే నిరాహారదీక్షలను కొనసాగించారు. మహిళలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో శ్రీశైలం నియోజకవర్గం మహాశక్తి కన్వీనర్ గంగాదేవి, మాజీ ఎంపిపి సౌజన్య, మాజీ కౌన్సిలర్ జెట్టి శివ పార్వతి, హేమలత, సుజాత, సరస్వతి, రుతమ్మ, లక్ష్మి దేవి, వెంకట లక్ష్మమ్మ, సరోజతో పాటు నియోజకవర్గ సమన్వయకర్త బన్నూరు రామలింగ రెడ్డి, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు వేణు గోపాల్, మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ రెడ్డి, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు నరసింహా రెడ్డి, రాజా రెడ్డి, రాఘవ రెడ్డి, జాకీర్, వెంకట రామయ్య, రామిరెడ్డి, శంకర్, జనార్ధనరెడ్డి, అర్.ఎస్ గాజుల పల్లె సర్పంచ్ అస్లాం బాషా, ఆత్మకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, నా ఖాన్, కోయ హొటల్ మున్నా, రవీంద్రా బాబు, శ్రీరామ్ రెడ్డి, వెంకట రావు, శివా రెడ్డి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలనకు ముగింపు చెప్పేందుకు ప్రజలు వేచి చూస్తున్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ఆమే విలేకరులతో మాట్లాడుతూ మంత్రి రోజా తాను ఒక మహిళ అన్న విషయాన్ని మరిచి నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుతో బయటకు వచ్చిన మహిళలపై విమర్శలు చేయడం తగదన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - నంద్యాల

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సిపిఐ నాయకులను అక్రమ అరెస్టులను చేశారని సిపిఐ నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సంజీవ నగర్ సెంటర్ లో మూతికి నల్ల బ్యాడ్జిలు ధరించి వినూత్నముగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫకృద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ ప్రాంతాల రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ, యువజన రంగ, రైతుల, ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య సుగుణమ్మ, రాధాకృష్ణ, మోట రాముడు, మరియు సిపిఐ ప్రజా సంఘాల నేతలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ప్రజాస్వామ్య వాదులు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలని అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫకృద్దీన్, సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి కె ప్రసాద్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎండి రఫీ అక్రమ అరెస్టును ఖండించండి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డోన్ పర్యటనకు ఆటంకం కలిగిస్తారని ఉద్దేశంతో పిడిఎస్యు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎస్ ఎండి రఫీని సోమవారం అర్ధరాత్రి ముందస్తు హౌస్ అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల డివిజన్ కార్యదర్శి ఎం శంకర్ ఖండించారు. మంగళవారం స్థానిక శ్రీనివాస సెంటర్ నందలి ఏపిటిఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి ఎస్ చౌడప్ప, డివిజన్ అధ్యక్షులు ఎస్ మహమ్మద్, ఆదర్శ భవన నిర్మాణ కార్మిక సంఘం డివిజన్ నాయకులు రఫీ, కాజామియా, మౌలిసా, పిడిఎస్యు డివిజన్ నాయకులు సాదిక్, బాలాజీ, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్కు స్వర్ణకారుల ఘన సన్మానం

ప్రజాశక్తి - చాగలమర్రి

ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న షేక్ బాబూలాల్

చాగలమర్రిలో జిల్లా గ్రామ సచివాలయాల జెసిఎస్ కోఆర్డినేటర్గా నియామకమైన వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ను స్థానిక స్వర్ణకారులు మంగళవారం బాణసంచా పేలుస్తూ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్ర ముస్లిం మైనారిటీ స్వర్ణకారుల సంఘంలో వివిధ పదవులు పొందిన స్వర్ణకారులకు వైయస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్ మంగళవారం ధ్రువీకరణ పత్రాలను అందజేసి అభినందించారు. రాష్ట్ర ముస్లిం మైనారిటీ స్వర్ణకారుల సంఘ ఉపాధ్యక్షుడిగా ముల్లా దాదా పీర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పెద్ద వంగలి మహబూబ్ బాషా, సహాయ కార్యదర్శులుగా సాధక్, జమాల్ భాషలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్వర్ణకారుల సంఘం నాయకులు ముల్లా ఖాదర్బాషా , కొత్తపల్లె అబ్దుల్లా , ఇసుకపల్లి అమీర్ బాష , మహమూద్, బాబుద్దిన్ , రఫీ, గౌస్, హుస్సేన్ బాష, చిన్న జమాల్, చాగలమర్రి ఉపసర్పంచ్ షేక్ సోహెల్, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, ఎంపీటీసీ ఫయాజ్, వార్డు సభ్యుడు పెయింటర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి - మహానంది

మాట్లాడుతున్న తహసిల్దార్ జనార్ధన్ శెట్టి

మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని సచివాలయాన్ని మహానంది తహసిల్దార్ జనార్ధన్ శెట్టి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించా లన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను, నియమాలను అనుసరించాలని, సేవల్లో పారదర్శకత పాటించాలని సిబ్బందికి సూచిం చారు. సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలన్నారు. స్పందన ఫిర్యాదుల సేకరణ, పరిష్కారంలో అలసత్వం వద్దని సిబ్బందికి సూచించారు. డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో సురేంద్రనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగ సంజీవ రావు, హార్టికల్చర్ అధికారిని రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది చక్రవర్తి, రఫీ పాల్గొన్నారు.

రామలింగేశ్వర రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

ప్రజాశక్తి - పాములపాడు

వైసిపి పాములపాడు మండల నూతన అధ్యక్షులుగా నియామకం అయిన రామలింగేశ్వం రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంగళ వారం నాడు సర్పంచులు చంద్రారెడ్డి, వనమాల ప్రసాదరావు, నాయకులు ఎల్వి రమణారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, దర్గయ్య ప్రభాకర్, సుంకన్న, రాజశేఖర్ ,చలమారెడ్డి ,రాజన్న, అంబయ్య, శ్రీకాంత్ వివిధ గ్రామాల నాయకులు మర్యాద పూర్వకంగా దుశ్యాలవులతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కొరకు గెలుపు కొరకు నీ వెంట నడుస్తామని వారు తెలిపారు. అనంతరం రామలింగేశ్వర్రెడ్డి మాట్లాడుతూ మండలంలో నాయకులు, కార్యకర్తలను కలుపుకొని అందరి సహకారంతో పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని అని అన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. త్వరలోనే మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం మిట్ట కందల గ్రామ సర్పంచ్ చింతల నారాయణ సతీమణి ఇటీవల కాలంలో మరణించడంతో చింతల నారాయణను రామలింగేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఆయనను ధైర్యంగా ఉండి ఆరోగ్యం బాగా చూసుకోవాలని సూచించారు.

రామలింగేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు, అభిమానులు

వైసీపీ నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూరు పట్టణానికి చెందిన ముస్లింమైనార్టీ వైసీపీ నాయకులు మంగళవారం టిడిపిలో చేరారు. అల్లూరు గ్రామంలో నంద్యాల టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో వారు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీలో ఎమ్మెల్యే వర్గం ఉన్న వీరు టిడిపిలో చేరడంతో మరికొందరు ఇదే బాటలో ఉన్నట్లు సమచారం. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయ సూర్య , గిరీశ్వర్ రెడ్డి, జనార్ధన్, ఎస్ ఎం డి జమీల్,పటాన్ రసూల్ ఖాన్,షేక్ ఇలియాస్,షేక్ తోఫిక్, అఫ్రిద్,అబ్దుల్లా పాల్గొన్నారు.

సాగునీటిని పొదుపుగా వాడుకోవాలి : ఇఇ

ప్రజాశక్తి - రుద్రవరం

రైతులు తెలుగంగ ప్రధాన కాలువ నుంచి పారుతున్న నీటిని పొదుపుగా వాడుకోవాలని తెలుగు గంగ ఈఈ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన సిబ్బందితో కలిసి రుద్రవరం సమీపంలో ఉన్న తెలుగు గంగ 20వ ఉపకాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము తెలుగంగ కాలువ ద్వారా ఎంతవరకు నీరు వస్తుందన్న విషయాలను ఉన్నతాధికారులు తెలియజేస్తారన్నారు. 20వ ఉప కాలవ సమీపంలో 600 క్యూసెక్కుల నీటి ప్రవాహము పారుతుం దన్నారు. రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని, ఉన్న ఆరుతడి పంటలకు నీటిని పొదుపుగా వాడుకోవాలని అన్నారు. ఆయన వెంట డి ఈ ,చంద్ర ఓబుల్ రెడ్డి, ఏఈ రామ శేషు సిబ్బంది ఉన్నారు. అలాగే తెలుగు గంగ 14 ఉప కాలువనుంచి 17వ ఉపకాలమ వరకు నీటి ప్రవాహము సామర్థ్యాన్ని డిఇ శరత్ కుమార్ పరిశీలించారు. ఆయన వెంట ఏ ఈ లు మల్లికా దేవి, రాజా సుబ్బారావు సిబ్బంది ఉన్నారు.

ఘనంగా భూమా కిషోర్ రెడ్డి పుట్టినరోజు

- రక్తదానం చేసిన సింగం భరత్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని బిజెపి తాలూకా ఇంచార్జ్ భూమా కిషోర్ రెడ్డి నివాసం వద్ద ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని దాదాపు 50 మంది ఆయన అభిమానులు రక్తదానం చేసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబటి మహేశ్వర్ రెడ్డి, సింగం భరత్ రెడ్డి, హుస్సేన్ రెడ్డి, నాగిరెడ్డిపల్లె శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి తో పాటు అధిక సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

ఎమ్మెల్యే సమక్షంలో చేరుతున్న టిడిపి నాయకులు

ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన పది కుటుంబాలు టిడిపి పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. మంగళ వారం పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో రామాపురం గ్రామానికి చెందిన నిట్టూరు రాజశేఖర్, కిట్టు, కుమార్ ,జాన్సన్, సురేష్ ,హరి, రవి, విజయ్, యోహాను, వేణు, జాను, ఇస్సాక్ లు టిడిపి పార్టీని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వైసీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ వైసిపిలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. రామాపురం గ్రామ వైసిపి నాయకులు వీరా వెంకటసుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, కంబగిరి, రామారావు, ప్రమోద్, వలి, మాదిగ కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు

5వ పేజీ తరువాయి... పలువురు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మహానంది : మహానంది క్షేత్రంలో శాస్త్ర బద్ధంగా జరిగిన వినాయక చవితి వ్రతం ఆలయ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు,ఆలయ అధికారులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుణ్ణి దర్శించుకున్నారు.

పగిడ్యాల: వినాయక చవితి పండుగను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలలో వినాయకుని విగ్రహా లను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు భక్తి పాటలు భజనలు చేశారు. నెహ్రూ నగర్ గ్రామంలో నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి బండి వెంకటరమణ, నందికొట్కూరు నియోజవర్గం టిడిపి నాయకులు బండి జయరాజ్ దంపతులు వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జయేంద్ర గౌడ్, పెద్ద మద్దిలేటి, మునిస్వామి, కృష్ణ మహిళలు చిన్నారులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయం సమీపాన ఏర్పాటుచేసిన వినాయకునికి ముచ్చుమర్రి ఎస్ ఐ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు మద్దిలేటి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి గోవిందు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వైసీపీ నాయకులు భూష గౌడ్ వినాయక చవితి సందర్భంగా వినాయకుని భక్తి చర్చలతో ప్రత్యేక పూజలు చేశారు.

అబ్దుల్లాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష



ప్రచారం చేస్తున్న వైద్యాధికారి వంశీకృష్ణ

ప్రజాశక్తి - వెలుగోడు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేల్పనూరు పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటికి సర్వే కార్యక్రమం వైద్యాధికారి వంశీకృష్ణ, ఎం పి హెచ్ ఇ ఓ శ్రీనివాసులు మంగళ వారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ 30 సంవత్సరముల వయస్సు గల ప్రజలు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు బిపి, షుగర్, హెచ్ బి జ్వర పీడితులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు ఇంటింటికి 15 రోజుల వరకు అందరినీ పరీక్షించడం జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్తులందరూ మీ ఇంటి దగ్గర అన్ని పరీక్షలు చేయించుకొని అబ్దుల్లాపురం గ్రామంలో వచ్చే నెల 3 వ తేదీన జరుగు మెడికల్ క్యాంపు నందు నైపుణ్యత కలిగిన ప్రత్యేక వైద్యులచే పరీక్షించుకొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమము మొదటిరోజు జిల్లా ప్రోగ్రామ్ అధికారి కాంతారావు నాయక్, ఏఎన్ఎం సునీత ఎం ఎల్ హెచ్ పి వసంత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్ల పంపిణీ

చాగలమర్రి : చాగలమర్రిలోని ప్రభుత్వాసుపత్రిలో జగనన్న ఆరోగ్య సురక్ష కింద ఉచిత వైద్య పరీక్షలు నిర్వహణకై టోకెన్లను ఆయా గ్రామాల ఏఎన్ఎం లకు, ఎంఎల్హెచ్పిలకు మండల వైద్యాధికారి ఇమ్రాన్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటు ంబానికి ఒక్కొక్క టోకెన్ పంపిణీ చేయాలన్నారు. మీకు మీ కుటుంబ సభ్యులకు సంపూర్ణ ఆరోగ్యం సంరక్షణ కై గ్రామ గ్రామాన విలేజ్ హెల్త్ కేంద్రాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఈనెల 30 నుండి ప్రారంభమవు తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సుల్తానా, సిహెచ్ఓ రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, హెల్త్ సూపర్వైజర్లు రామలింగారెడ్డి, సీతా రాములమ్మ, వైద్య సిబ్బంది రాజేష్, నాయక్ లు పాల్గొన్నారు.

తోకలను అందజేస్తున్న మండల వైద్యాధికారి ఇమ్రాన్

జిల్లా ఆసుపత్రిలో నిబంధన సడలించాలి

ప్రజాశక్తి - నంద్యాల

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పేషెంట్కు తప్పని సరిగా ఆధార్ కార్డు, ఫోన్ ఉండాలన్న నిబంధనను సడలించాలని నంద్యాల మైనారిటీ నాయకులు జమాఆతె ఇస్లామీ అధ్యక్షులు అబ్దుల్ సమద్, ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక కన్వీనర్ అబులైస్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో పలు చోట్ల ఫ్యాన్లు తిరగక దోమలతో రోగులు తిప్పలు పడుతున్నారని, పిఆర్ఓ ఈ విషయంగా దృష్టి సారించాలని కోరారు. అనారోగ్యం తో వచ్చే రోగులు సహజంగానే ఆందోళనలో, ఆతురుతలో ఉంటారు, వారికి ఫోన్, ఆధార్ అంటు వేధించటం సబబుగా లేదని, ఈ కఠినతర ఆంక్షలు నుండి పేద , చదువురాని వారికి సడలించాలని, ఎంఎల్ఏ, ఆసుపత్రి సూపరింటెండెంట్ రోగుల పట్ల తగిన శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

మోడల్ స్కూల్లో బోరు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్లలో ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులకు బోరు వేయ డంతో నీళ్లు రావడం వల్ల ప్రిన్సిపాల్ పి.చంద్రసేనారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం కొలిమిగుండ్ల లోని,ఏ పి మోడల్ స్కూల్ లో రామ్ కో సిమెంట్ సహకారంతో బోర్ వెల్ ప్రిన్సిపల్ పి.చంద్రసేనారెడ్డి పూజసేసి ప్రారంభించారు. రామ్ కో యాజమాన్యానికి ధన్యవాదాలను ప్రిన్సిపల్ తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాముడు,తెలుగుఅధ్యాపకులు గురప్ప చారిస్.ఇజ్రాయిల్, శివలింగారెడ్డి, మధుసూదన్, ప్రసాద్, రంగడు, ప్రశాంతి,అరుణ, స్వప్న, వరలక్ష్మి,రాధ,గంగాదేవి తదితర అధ్యాపకులు హాస్టల్ వార్డెన్ చంద్రకళ,వారి బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాధగు చేయాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలో రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్వాతి తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ సబ్సిడీ విత్తనాలకు ఆర్బీకెల్లో సంప్రదించాలన్నారు.